క్లుప్తంగా

పరిశుభ్రతపై అవగాహన అవసరం

కౌన్సిలర్ శివకుమార్



పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న కౌన్సిలర్ శివకుమార్

తుక్కుగూడ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ శివకుమార్ సూచించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల 4వ వార్డులో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశుభ్రత పట్ల వ్యక్తగత అవగాహన పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

యాదవ సంఘం మండల కమిటీ నియామకం



నూతన కమిటీని సన్మానిస్తున్న నాయకులు

కందుకూరు: యాదవ సంఘం కందుకూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని సీతారామశాస్త్రి ఫంక్షన్‌హాల్‌లో యాదవ సంఘం సభ్యులు సమావేశమై నూతన కమిటీని ప్రకటించారు. సంఘం మండల అధ్యక్షుడిగా పసుపుల పర్వతాలుయాదవ్, ఉపాధ్యక్షుడిగా బాల మల్లేశ్‌యాదవ్, వెంకటేశ్, చెన్నయ్య, కుమార్, సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హనుమంతుయాదవ్, ప్రధానకార్యదర్శులుగా లింగం, ఆంజనేయులుయాదవ్, కోశాధికారిగా రామకృష్ణయాదవ్, సలహాదారులుగా బాలరాజు, రాములు, నర్సింహ, యాదయ్య, మైసయ్య, భిక్షపతి, సభ్యులుగా శివశంకర్, మహేందర్, రమేశ్, మహేందర్, వి.సురేష్, బి.ఆంజనేయులు, శ్రీనివాస్, పి.మల్లేశ్, ఎం.శ్రీనివాస్, మల్లేశ్, ప్రవీణ్, సాయిలు, ఎం.మల్లయ్య, జంగయ్య, ఎస్.మల్లయ్య, కృష్ణయ్య, ప్రవీణ్, పర్వతాలు, ఎం.భిక్షపతిని ఎన్నుకున్నామన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ లావణ్య

తుక్కుగూడ: వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కౌన్సిలర్ సప్పిడి లావణ్య తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని 13వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హెచ్ఎండీఏ నిధులతో సీసీ రోడ్డు పనులు చేపట్టామని చెప్పారు. నిధులు మంజూరు చేసి, వార్డు అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

బాపూజీకి వినతి



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు, ఆశలు

కందుకూరు: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు సోమవారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం చౌరస్తాలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సరస్వతి, రాధిక మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపేదిలేదని స్పష్టం చేశారు. వీరికి వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సుమతి, అప్రోచ్, జయసుధ, సురేఖ, లక్ష్మీదేవి, వెంకటమ్మ, ముంతాజ్‌బేగం, శైలజ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

చెరువులను సుందరీకరిస్తాం

హయత్‌నగర్: హయత్‌నగర్‌లోని కుమ్మరికుంట, బాతుల చెరువులను పరిరక్షించి వాటిని సుందరీకరించేందుకు కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం హయత్‌నగర మత్స్యపారిశ్రామిక సొసైటీ సభ్యులకు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులనే లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కందుకూరు: ఎంపీడీఓ కార్యాలయంలో



నేదునూరులో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



బాచుపల్లిలో..

బాపూజీ సేవలు చిరస్మరణీయం

గాంధీ జయంతి సందర్భంగా సోమవారం నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. యువత గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అహింసా, సత్యాగ్రహ, ఆమరణ దీక్షలతో దేశ ప్రజలను ముందుకు నడిపి స్వాతంత్ర్య ఫలాలను దక్కేలా చేసిన గాంధీ ప్రపంచానికి ఆదర్శప్రాయుడు. ఆయన చూపిన మార్గంలో నడుద్దామని సూచించారు.



తుక్కుగూడ: మున్సిపల్ కార్యాలయంలో గాంధీజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కందుకూరు చౌరస్తాలో..



రావిర్యాలలో....



మహేశ్వరం: గ్రామ పంచాయతీ కార్యాలయంలో



మహేశ్వరం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



బడంగ్‌పేట: గాంధీ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు



హుడాకాంప్లెక్స్: డాక్టర్స్ కాలనీలో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

కల్వకుర్తిలో కాషాయ జెండా ఎగురవేస్తాం

బీజేపీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ కుమార్

తలకొండపల్లి: తెలంగాణ ప్రజలు మార్పును కోరుకొంటున్నారని బీజేపీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ బక్కికుమార్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. కల్వకుర్తిలో కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని చంద్రధనలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పాలమూరు ప్రజాగర్జన సభలో రాష్ట్రాభివృద్ధికి పలు హామీలిచ్చారని వివరించారు. రూ. 900 కోట్లతో గిరిజనులకు ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ మంజూరు చేయడం గొప్ప విషయమన్నారు. అలాగే, పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని ప్రధాని ప్రకటించడం రాష్ట్ర ప్రజలకు ఎంతో లాభదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. రాష్ట్రంలో పెక్కుమీరిన అవినీతి పేరుకుపోయిందన్నారు. అవినీతి రహిత ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో యాదగిరి, జస్వంత్, రాజు, రామచంద్రయ్య, అంజి, నరేష్, యాదయ్య, పాల్గొన్నారు.

మండలం ఇచ్చేవరకూ పోరాటం ఆగదు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లిని మండల కేంద్రంగా గుర్తించే వరకూ పోరాటం ఆపేది లేదని జేఏసీ నాయకులు రేణురెడ్డి అన్నారు. ఈ మేరకు గ్రామంలో చేపట్టిన రిలే దీక్షలు సోమవారం 92వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రేణురెడ్డి మాట్లాడుతూ.. ప్రజల అభీష్టాన్ని పరిగణనలోకి తీసుకుని, గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రజల అవసరాలు, ఆవశ్యకత నేపథ్యంలో గట్టుఇప్పలపల్లిని వెంటనే మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు డేవిడ్, దామోదర్, రేణురెడ్డి, అశోక్‌గౌడ్, అంజయ్య, ముత్యాలు, రాజు, మహేశ్, కిరణ్, ప్రవీణ్, నరసింహ, మల్లేశ్, రమేశ్, శంకర్, చిన్నయ్య, రాజశేఖర్, యువకులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలి

- ఇస్కాఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్
- మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత

హుడాకాంప్లెక్స్: మహేశ్వరం నియోజకవర్గంలోని నిరుపేదలకు ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఇస్కాఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం డాక్టర్స్ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇళ్ల లబ్ధిదారుల పేర్లతో కూడిన వినతి పత్రం ద్వారా అందజేశారు. సీపీఐ శాఖ కార్యదర్శి మహ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గోపాల్ మాట్లాడుతూ.. ప్రజల కనీస మౌలిక వసతులు, సొంతింటి నిర్మాణాలకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో వేలాది మంది నిరుపేదలు ఇళ్లు లేక దశాబ్దాల తరబడి అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మహమూద్, ఐ.పాపయ్య, శంకర్‌నగర్, జిల్లెల కృష్ణ, ఆర్.కరుణాచారి, మహ్మద్ ఫైమిదా, ఎస్.నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్స్ కాలనీలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న గోపాల్

అర్హులందరికీ ఇస్తాం..

మహేశ్వరం నియోజకవర్గంలోని పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు. ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గోపాల్ సోమవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఆమె అర్హులందరికీ గూడు నిర్మించి ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి తెలిపారు.

రాజకీయాల్లో స్వచ్ఛత రావాలి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్

చైతన్యపురి: ప్రధాని నరేంద్రమోదీ పిలుపుతో దేశ ప్రజలు స్వచ్ఛ భారత్‌లో భాగస్వాములు అయ్యారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ అన్నారు. గడ్డిఅన్నారం డివిజన్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామరంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా మోదీ స్వచ్ఛభారత్ కార్యక్రమానికి పిలుపునిచ్చారని అన్నారు. రాజకీయాలు, ప్రజలోనూ స్వచ్ఛత రావాలని తరుణ్ చుగ్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, స్థానిక బీజేపీ నాయకులు జయప్రకాష్ , శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

275 మందికి గుండె పరీక్షలు

ఇబ్రహీంపట్నం రూరల్: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోల్కంపల్లి సర్పంచ్ అండాలు, ఎంపీటీసీ చెరుకూరి మంగ రవీందర్‌లు పేర్కొన్నారు. బహుజన యువగళం ఫౌండర్ చైర్మన్ చెరుకూరి రాజు ఆధ్వర్యంలో కార్డియో టెక్నీషియన్ బహుజన యువగళం అధ్యక్షుడు డాక్టర్ ప్రశాంత్ సహకారంతో సోమవారం పోల్కంపల్లి గ్రామంలో ఉచిత గుండె పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన 275 మందికి గుండె పరీక్షలు చేసి మందులు అందజేశారు. ముఖ్యఅతిథులుగా విచ్చేసిన సర్పంచ్ అండాలు, ఎంపీటీసీ చెరుకూరి మంగ రవీందర్‌లు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎక్కడ చూసినా బీపీ, షుగర్ లాంటి వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలకు తెలియకుండానే అనారోగ్యాల బారిన పడి మరణిస్తున్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోజు నడక, వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ప్రణీత్, రాజేష్, భరత్‌రాజ్, అనిల్ , వర్యా రాజేష్ ,చిరంజీవి చెరుకూరి, సుభాష్, మధు, ప్రవీణ్, శ్రీకాంత్ ,లోకేష్, బంటిలతో పాటు యశోద ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో బదిలీలు సహజం

సర్పంచ్ వెంకట్రాంరెడ్డి

తలకొండపల్లి: విధి నిర్వహణలో బదిలీలు సహజమని సర్పంచ్ వెంకట్రాంరెడ్డి అన్నారు. ప్రజల కోసం మనం చేసిన పనులే గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఖానాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన శంకర్ బదిలీపై మహేశ్వరం మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం హెచ్ఎం శంకర్‌కు వీడ్కోలు, సన్మాన సభ నిర్వహించారు. సర్పంచ్ ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంతో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అనంతరం హెచ్ఎం శంకర్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి అలివేలు, యాదయ్యగౌడ్, కృష్ణ, నర్సింహ, వెంకటేశ్ పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళ అరెస్ట్

హస్తినాపురం: గాంధీ జయంతిరోజున మద్యం దుకాణాలు మూసివేసి ఉండడంతో కొంతమంది కిరాణాషాపులలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ జలేందర్‌రెడ్డి తెలిపిన మేరకు.. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇంజాపూర్ గ్రామంలో కిరాణషాపులలో అక్రమంగా మద్యాన్ని అమ్ముతున్నారన్న పక్కాసమాచారంతో సోమవారం ఇంజాపూర్ గ్రామపరిధిలోని తుల్జాభవానినగర్ కాలనీకి చెందిన కొర్ర శిల్ప (40) కిరాణ షాపుపై దాడిచేసి అందులో ఉన్న 33 మద్యం సీసాలను బాటిళ్లనును స్వాధీనం చేసుకుని శిల్పను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

గ్యారంటీ' పథకాలపై ఇంటింటి ప్రచారం

ఇబ్రహీంపట్నం: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాలపై శేరిగూడలో సోమవారం ఆ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోనియా, రాహుల్ గాంధీలు ఇచ్చిన మాటపై నిలబడుతారని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా హామీలను అమలు చేస్తారని అన్నారు. కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, రాఘవులు, రజనీకాంత్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, యాదగిరి, రాజు, గౌస్ పాషలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలన సుభిక్షం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి సబితారెడ్డి

- విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి
- రూ.4.5 కోట్లతో అభివృద్ధి పనులు

బడంగ్‌పేట్: కంటికి రెప్పలా ప్రజలను కాపాడుతూ.. సుభిక్ష పాలన చేస్తున్న సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. సోమవారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.4.5 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను సబితారెడ్డి ప్రారంభించారు. కార్పొరేషన్ పరిధిలోని 8, 27,26,7,6, 9,23 డివిజన్ల పరిధిలోని బడంగ్‌పేట, నాదర్‌గుల్, గుర్రగూడల్లో చేపట్టనున్న మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, వైకుంఠధామాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో బడంగ్‌పేట కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. వందల కోట్లతో మున్సిపల్ కొత్త భవనం, ప్రజాభవన్(ఉచిత ఫంక్షన్ హాల్), జిల్లా లైబ్రరీ, తెలంగాణ అమరవీరుడు యాదయ్య స్మారక క్రీడాప్రాంగణం, మాడ్రన్ హైస్కూల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను నిర్మిస్తున్నామన్నారు. అలాగే, పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాలను తీసుకువచ్చామన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు తనపై ఉంచి మరోమారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత, డిప్యూటీ మేయర్ ఇబ్రాంశేఖర్, కమిషనర్ సుమన్‌రావు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి పాల్గొన్నారు.

మంత్రులకు ధన్యవాదాలు



విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని పేద ప్రజల సౌకర్యార్థం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు రెండు ఆస్పత్రులను మంజూరు చేయడంపై బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు ఎక్బాల్ బిన్ ఖలీఫా, కో-ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డిలు మాట్లాడారు. మున్సిపాలిటీలో ఎక్కువగా పేదలు నివాసం ఉంటున్నందున ప్రభుత్వ ఆస్పత్రుల ఆవశ్యకతను మంత్రి సబితారెడ్డి, వైద్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు తెలియజేశారు. స్పందించిన మంత్రి శ్రీరాంకాలనీలో యూపీహెచ్‌సీ, పహాడీషరీఫ్ 30 పడకల ఆస్పత్రిని మంజూరు చేశారని చెప్పారు. దీంతో ఇద్దరు మంత్రులకు మున్సిపాలిటీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, శ్రీరాంకాలనీలోని 16 కుల సంఘాలకు స్థలాలు కేటాయించి.. కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కైసర్ బామ్, యూసుఫ్ పటేల్, జనార్దన్, హామెద్, నగేశ్, బర్కత్ అలీ, అలీ మసూరీ పాల్గొన్నారు.

సర్పంచ్ ఇంటి ఎదుట ధర్నా

కందుకూరు: దళితబంధు అర్హులందరికీ ఒకేసారి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని నేదునూరులో గ్రామ సర్పంచ్ ఇంటి ఎదుట లబ్ధిదారులతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బి.శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. గ్రామంలో దళితబంధును కేవలం తమకు ఇష్టమైన వారికే రాసుకున్నారని ఆరోపించారు. అధికారులు విచారణ చేపట్టి అర్హులను గుర్తించాలని డిమాండ్ చేశారు. కాగా, ఈ విషయమై సర్పంచ్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా దళిత బంధు పథకం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇందులో తమ ప్రమేయం ఏమీ లేదని చెప్పారు. కార్యక్రమంలో సీపీఎం, కాంగ్రెస్ నాయకులు కుమార్, ఎండీ అఫ్జల్‌బేగ్, కృష్ణ, రాజు, భిక్షపతి, నరసింహా, వెంకటయ్య, కృష్ణ, శేఖర్, ప్రకాష్, శంకర్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఎం, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు